విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

మంగళవారం 09, ఏప్రిల్- 2024 4 పేజీలు

కేంద్ర పథకాలకు రాష్ట్ర ప్రభుత్వ స్టిక్కర్లు : కావ్య క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర - కావలి : కేంద్ర పథకాలకు రాష్ట్ర ప్రభుత్వ స్టిక్కర్లు వేసుకొని ప్రజలకు పంచడం జరిగిందని కావలి అసెంబ్లీ టీడీపీ - జనసేన - బీజేపీ ఉమ్మడి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి విమర్శించారు. కావలి టీడీపీ కార్యాలయంలో సోమవారం టీడీపీ పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, జనసేన పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయి విఠల్, బీజేపీ పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం తో కలసి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ.2.70 లక్షల కోట్ల డీబీటీలో సగానికి పైగా కేంద్ర ప్రభుత్వ నిధులేనని తెలిపారు. 89 లక్షల రేషన్ కార్డులకు సరుకులు కేంద్రం ఇస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నది 63 లక్షల కార్డులకు మాత్రమేనన్నారు. కరోనా సమయంలో పేదలకివ్వమని కేంద్రం పంపిన 5.65 లక్షల మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం పేదలకు ఇవ్వకుండా జగన్ రెడ్డి బియ్యం మాఫియా తినేసిందన్నారు. చంద్రబాబు ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా 8 రకాల సరుకులు సరఫరా చేయగా జగన్ రెడ్డి బియ్యానికి పరిమితం చేసి పేదల్ని మోసం చేశారని, అన్న క్యాంటీన్లు రద్దు చేశారన్నారు. రైతు భరోసాలో రాష్ట్ర వాటా రూ.7,500 మాత్రమేనని, కేంద్రం రూ. 6వేలు ఇస్తున్నదన్నారు. కాని రూ.13,500 తానే ఇస్తున్నట్టు జగన్ రెడ్డి అబద్దాలు చెబుతున్నాడన్నారు. కేంద్ర పథకమైన జల్ జీవన్

2

నీచమైన రాజకీయాలు వైసీపీదే - వేమిరెడ్డి దంపతులు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:వైసిపి ఒక వికృత పార్టీ అని, ఆ పార్టీకి ఆ పార్టీ ముఖ్య నాయకులకు ప్రజలు త్వరలోనే తగిన బుద్ధి చెబుతారని నెల్లూరు పార్లమెంటు ఎన్డిఏ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. నార్త్ రాజుపాలెం లో పలువురు ముఖ్య నాయకులు వైసిపి నుంచి టిడిపిలో చేరగా వారికి వేమిరెడ్డి దంపతులు కండువాలువేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికపై వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ వైసిపి నాయకులు విజయ సాయి రెడ్డి, ప్రసన్నకుమార్, రాజేంద్రతదితరులుతమపై దుష్ప్రచారం చేస్తూ ఒక తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి గా నారా చంద్రబాబునాయుడు తననుప్రకటించినప్పటి నుంచిఇలాంటి ఫేక్ ప్రచారాలు అనేకం చేశారని వివరించారు. వైసీపీ పార్టీ బతుకే ఫేక్ ప్రచారాలపై ఆధారపడి ఉందని, ఈ ఫేక్ పార్టీని ఇంటికి సాగనంపే రోజులు త్వరలోనే ఉన్నాయన్నారు.ఢిల్లీ నుంచి ఎంపీ అభ్యర్థిగా ఇక్కడికి వచ్చిన విజయసాయిరెడ్డి జిల్లాకు ఏం చేశారో చెప్పిఓట్లుఅభ్యర్థించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఫేక్ ప్రచారాలు చేస్తూ ఎన్నికలకు వెళ్ళడం సిగ్గుచేటని ఘాటుగా స్పందించారు. తాము ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చామని, నీతి నిజాయితీగాబతుకుతున్నామన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పై పోటీకి సరైన నాయకుడే లేక వైజాగ్ నుంచి ఇంపోర్ట్ చేసుకున్నవిజయసాయిరెడ్డి.. పిచ్చిపిచ్చి ప్రెస్ మీట్ లు పెట్టి విమర్శిస్తున్నారన్నారు. ఈ జిల్లాకు వైసిపి ఏం చేసిందో ప్రజలకు వివరించి ఓటు అడగాలని సవాల్ విసిరారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. మేము పార్టీ మారినప్పటి నుంచి వైసీపీ నాయకులుచీప్ పాలిటిక్స్ ఆడుతున్నారన్నారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పక్కాగా అమలు చేయాలి

మీడియా సెంటర్‌ను ప్రారంభంలో కలెక్టర్, ఎస్పీ ఉద్ఘాటన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : భారత ఎన్నికల సంఘం నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ, జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పక్కాగా అమలు చేయాలని ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం. హరినారాయణన్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని డిఆర్‌డిఎ సమావేశ మందిరంలో నూతనంగా ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌ను జిల్లాఎస్పీ ఆరీఫ్ హఫీజ్, జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్‌తోకలిసికలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించేందుకువారం ముందేఎన్నికలఏర్పాట్లుమొదలుపెట్టినట్లు చెప్పారు. ఎన్నికలసంఘం నిబంధనల మేరకుఎన్నికల ప్రవర్తనా నియమావళిని అమలు చేస్తున్నట్లు చెప్పారు. కోడ్ ఉల్లంఘనకు సంబంధించి వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. సి-విజిల్ ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ఇప్పటవరకు 257 ఫిర్యాదులు రాగా ఫిర్యాదు వచ్చిన 100 నిమిషాల్లోనే పరిష్కరించే చర్యలు చేపట్టినట్లు చెప్పారు. జిల్లాలో నగదు, మద్యం, ఇతర వస్తువుల తరలింపుపై ప్రత్యేక దృష్టిపెట్టామని, జిల్లావ్యాప్తంగా 18 చెక్ పోస్టులనుఏర్పాటుచేసిగట్టి నిఘాపెట్టామన్నారు.జిల్లాసరిహద్దులు ప్రధానమార్గాల్లో ముమ్మరంగా తనిఖీలు చేపట్టినట్లు చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకు 1200 లీటర్లు రూ.7.50 లక్షలు విలువైన మద్యం, 92 లక్షల నగదు, 88 లక్షల బంగారు, వెండి, 7 లక్షలు విలువైన ఇతర వస్తువులను మొత్తం రూ.1.96 కోట్ల విలువైన సామాగ్రిని సీజ్ చేసినట్లు కలెక్టర్ వివరించారు. ఈనెల 10 నుంచి ప్రతి నియోజకవర్గంలో 3 ఎస్ఎస్‌టి (స్టాటిస్టిక్స్ సర్వయివల్ టీమ్స్) బృందాలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.ఎంసిసి బృందాలు నిరంతరం కోడ్‌ను పక్కాగా అమలు చేసేందుకు పనిచేస్తున్నట్లు చెప్పారు. ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాలో రాజకీయ ప్రకటనలకు ఎం సి ఎం సి నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరి అని కలెక్టర్ పేర్కొన్నారు. పత్రికల్లో పొలిటికల్ అడ్వర్టైజ్‌మెంట్లు ప్రచురించే ప్రింటర్లు, కరపత్రాలు, పోస్టర్లు ప్రచురించే ప్రింటర్లు.ప్రచురించిన 48 గంటల్లో డిక్లరేషన్ ఫారమ్‌లను జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో అందజేయాలని జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో పెద్ద పత్రికలు, చిన్న పత్రికలు, పిరియాడికల్స్ పొలిటికల్ అడ్వర్టైజ్ మెంట్ ప్రింట్చేస్తున్నాయని, అందుకు సంబంధించిన ఎంపెండిక్స్ - ఏబీ, పబ్లిషర్ ఆధార్ కార్డు, ప్రకటన, పాంప్లెట్, పోస్టర్ కాపీలతో పాటు సంబంధిత బిల్లు కాపీని కూడా జత చేసిజిల్లాఎన్నికలఅధికారి కార్యాలయంలో గానీ,ఎం.సి.ఎం.సి.కార్యాలయంలో గానీ అందజేయాలని ఆయన తెలిపారు. అట్లు అందజేయని వారి విషయంలో సెక్షన్ 127ఏ ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మాడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ ఉల్లంఘనలపై ఇప్పటవరకు 27 కేసులు నమోదు చేసినట్లు కలెక్టర్ చెప్పారు.2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలందరూ

2

సర్వేపల్లికి మే13 నుంచి మంచి రోజులు: సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : గోవర్ధన్ రెడ్డి చేసిన పాపాలు పండిపోయాయి. ఇక ఆయననుభగవంతుడుకూడా కాపాడలేడు. ఎన్నికల కోడ్‌తో సర్వేపల్లి ప్రజలు సంకెళ్ల నుంచి విముక్తులయ్యారు. ఎస్పీ బదిలీతో వారిలో ధైర్యం రెట్టింపయింది అక్రమ కేసుల బనాయింపు నుంచి అభివృద్ధి పనులను అడ్డుకోవడం వరకు ఆయన చేసిన పాపాలకు లెక్కేలేదు.వెంకటాచలంమండలంచెముడుగుంట పర్యటన సందర్భంగా మాజీ మంత్రి, సర్వేపల్లి టీడీపీ అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే 1994, 1999 ఎన్నికలకు మించిన మెజార్టీతో ఘన విజయం సాధించడం ఖాయం ఊళ్లకు ఊళ్లుగా ఏకమవుతున్నాయి. వైసీపీ నుంచి మరిన్ని కీలక చేరికలు జరగబోతున్నాయి. ఇక సర్వేపల్లిలో కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆటలు సాగవు, దుర్మార్గాలను కొనసాగించలేడు. ఎలాంటి పరిస్థితులనైనాఎదుర్కొంటామని ప్రజలుధైర్యంగా బయటకువస్తున్నారు నేను పెట్టిన కేసుల్లో జైలుకు వెళ్లక తప్పదన్నారు.నాకు కాకాణిపై వ్యక్తిగత కక్ష లేదు.కానీ ఆయనచేతిలోసర్వేపల్లి నియోజకవర్గం నిలువు దోపిడీకి గురైంది.గ్రావెల్ నుంచి వైట్ క్వార్ట్జ్ వరకు, పొదలకూరులోని మెగా వాటర్ ప్లాంటు నుంచి కృష్ణపట్నం పోర్టులోని కంటైనర్ టెర్మినల్ వరకు ప్రజలు సర్వస్వం కోల్పోయారు దేగపూడి - బండేపల్లి కెనాల్, సోమశిల దక్షిణ కాలువ పనులను ఆపేశాడు. కండలేరు ఎడమ కాలువ లిఫ్ట్‌ను మూలన పెట్టించాడు. మత్స్యకారేరత ప్యాకేజీలో కోత పెట్టాడు..ఇలా చెప్పుకుంటే పోతే కాకాణి చేసిన పాపాలెన్నో ,అక్రమ కేసులు, కక్షసాధింపులు, ప్రకృతి సంపద, ప్రజలఆస్తులను దోచుకోవడం వంటి తప్పులు చేస్తే ఫలితం అనుభవించకతప్పదనే సందేశాన్ని ఇచ్చేందుకు సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలు సిద్ధమయ్యారు అని తెలిపారు.

కోవూరు బరిలో కేసి పెంచలయ్య

యానాదుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకుడిగా గుర్తింపు

విద్యార్థి నాయకుడిగా పోరాటాలు..గిరిజనుల్లో పట్టున్న నాయకుడు

విశాలాంధ్ర నెల్లూరు టౌన్ : ఆంధ్రప్రదేశ్ యానాదుల సంక్షేమ సంఘం నాయకుడు కేసి పెంచలయ్య రాజకీయ ఆరంగేట్రం చేస్తున్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో కోవూరు నియోజకవర్గం నుంచి పెంచలయ్య రంగంలోకి దిగుతున్నారు. స్వతంత్ర అభ్యర్థిగా ఆయన కోర ఎమ్మెల్యేగా పోటీకి దిగుతున్నట్లు తెలుస్తోంది. గత కొన్నేళ్లుగా రాష్ట్రవ్యాప్తంగా దళిత గిరిజనుల సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేస్తూ నెల్లూరు జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలోనే పెంచలయ్య గుర్తింపు పొందారు. ముఖ్యంగా గిరిజనుల్లో పెంచలయ్యకు వ్యక్తిగత ప్రతిష్ట ఉంది. నెల్లూరు జిల్లాలో ఏ మారుమూల పల్లెలో అయినా గిరిజనులకు సమస్య వస్తే పరిష్కారం కోసం ముందుంటారు. ఈ క్రమంలో ఆయనకు అధికారుల నుంచి వేధింపులు, పోలీసు కేసులు ఎదురయ్యాయి. ఎలాంటి వేధింపులు ఉన్న గిరిజనుల పక్షాన నిలబడి పోరాటాలు చేసి విజయం సాధించిన సందర్భాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో గిరిజనులకు రాజకీయ గుర్తింపు కావాలని పెంచలయ్య నేరుగా ఎన్నికల కదనరంగంలోకి దిగుతున్నారు.

కోవూరు నుంచే ఎందుకంటే..

కోవూరు నియోజకవర్గంలో గిరిజనుల జనాభా అత్యధికము. వెనుకబాటు తనం కూడా ఎక్కువే. నియోజకవర్గంలో ఎస్టి ఓటర్లు సుమారు 38000 ఉంటారు. అందులో యానాదుల ఓటర్ల సంఖ్య సుమారు 33000. మిగిలిన ఓటర్లు ఇతర గిరిజన ఉప కులాలు. యానాదుల్లో కేసి పెంచలయ్యకు గట్టిపట్టు ఉంది. అదేవిధంగా ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘ నాయకుడిగా పోరాటాలు చేసిన చరిత్ర ఉంది. బీసీలు ఎస్సీలు ఎస్టీల్లో కూడా ఆయనకు గట్టిపట్టు ఉంది. వ్యక్తిగత ఇమేజ్ కూడా ఉండడం ఆయనకు కలిసి వచ్చే

2

వేమిరెడ్డి దంపతులు ప్రజా జీవితంలో ఇమడలేరు-విజయసాయి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు:నెల్లూరు పార్లమెంట్ తేదేపా కూటమి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆయన సతీమణి కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి ప్రశాంతి రెడ్డి ప్రజా జీవితంలో ఇమడలేరని రాజ్యసభ సభ్యులు, వైఎస్సార్సీపీ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయి రెడ్డి అన్నారు. ఈ మేరకు నెల్లూరు జిల్లా పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి సోదరుడు రాజేంద్రనాథ్ రెడ్డితో ఆమె ఫోన్ ద్వారా మాట్లాడిన మాటలు మీడియా ముందు బహిర్గతం చేశారు. ఈ సందర్భంగా విజయ సాయి రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఓడిపోతే తాము స్తబ్దంగా ఉండిపోతామని ప్రశాంతి చెప్పడం వారి ఉద్దేశాన్ని బయటపెట్టిందని అన్నారు.వారు ఓడిపోతే ఇండియాతో పాటు ఇతర దేశాల్లోవారివ్యాపారాలు చేసుకుంటారే తప్ప ప్రజలను పట్టించుకోరని ఆమె మాటలు ద్వారా స్పష్టమవుతోందని అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డితో సహా పార్టీ లోని ప్రతినాయకుడు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటారని, ప్రజల కష్టాలు తమవిగా భావించి సహకారం అందిస్తారని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఎటువంటి వారు తమకు నాయకులుగా కావాలో ప్రజలే నిర్ణయించుకోవాలని కోరారు.రానున్న ఎన్నికల్లో నెల్లూరు లోక్ సభ స్థానంతో పాటు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో వైఎస్సార్సీపీ విజయం సాధిస్తుందని, ప్రతిపక్ష నేత ఎంతటి గొప్పవాడైనా, ఎంత డబ్బున్నా ప్రజలు జగన్మోహన్ రెడ్డినే ఆదరిస్తారని అన్నారు. టీడీపీకి నాయకులు కరువయ్యారని, పోటీచేసేందుకు ఆ పార్టీకి నాయకులు దొరక్కపోవడంతో వైసీపీ నుంచి వెళ్లిన వారికే టికెట్ఇచ్చిపోటీలో నిలబెట్టారన్నారు. కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి మాట్లాడుతూ పెద్దవారి పట్ల అగౌరవంగా మాట్లాడటం సరికాదన్నారు.ధన ఆహంకారం వారితో ఆ విధంగా మాట్లాడించిందని అన్నారు. నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి సోదరుడు రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రశాంతి తనకు ఫోన్ చేసి తన సహకారంకోరిందని, పలువుర్నికించపరుస్తూమాట్లాడిందని అన్నారు. తనకు తన అన్న ప్రసన్న కుమార్ రెడ్డికి ప్రస్తుతం ఎటువంటి విభేదాలు లేవని అన్నారు.

నియమావళిని పక్కాగా అమలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

నిర్భయంగా, స్వేచ్ఛగా భారత రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును వినియోగించుకోవడమే ప్రధాన లక్ష్యంగా పోలీసుశాఖ పనిచేస్తుందని ఎస్పీ కె.ఆరీఫ్ హఫీజ్ పేర్కొన్నారు. గ్రామాల్లో సీఐలు, ఎస్సైలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ గ్రామపెద్దలతో మాట్లాడుతూ ఘర్షణలకు తావులేకుండా అన్ని ప్రశాంత వాతావరణం కల్పించేందుకు ప్రత్యేక దృష్టిస్తున్నట్లు చెప్పారు. చెక్‌పోస్టుల వద్ద గట్టి నిఘా పెట్టి ముమ్మరంగా తనిఖీ చేపట్టినట్లు చెప్పారు. ఎటువంటి ఘర్షణలకు తావులేకుండా నూటికి 200శాతం ప్రశాంత వాతావరణంలో ప్రజలు నిర్భయంగాఓటుహక్కువినియోగించుకునేలా కృషి చేస్తున్నట్లు ఎస్పీ చెప్పారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్, జిల్లా సమాచారపౌరసంబంధాల అధికారి కె సదారావుడిపిఆర్‌వోటి.మోహన్‌రాజు, సమాచారశాఖ ఇంజనీర్ఎ.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

కోవూరు బరిలో కేసి పెంచలయ్య

(మొదటి పేజీ తరువాయి)

అంశం. కోవూరు నియోజకవర్గంలోని బుచ్చిరెడ్డిపాలెం, విడవలూరు, కొడవలూరు మండలాల్లోని ప్రజలతో పెంచలయ్యకు సత్సంబంధాలు ఉన్నాయి.

ఎవరి ఓట్లకు గండి..కోవూరు నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా కెసి పెంచలయ్య రంగంలోకి దిగితే ఎవరి ఓట్లకు గండిపడే అవకాశం ఉందనే అంశంపై చర్చలు జరుగుతున్నాయి. గిరిజన ఓటర్లు తెలుగుదేశానికి అనుకూలంగా ఉంటారు. అదేవిధంగా దళిత బీసీ ఓటర్లు టిడిపి వైసిపి లకు సమాన అవకాశాలు కల్పిస్తుంటారు. కోవూరు నియోజకవర్గం నుంచి కేసి పెంచలయ్య స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగితే సుమారు 40000 ఓట్లను ప్రభావితం చేయగలిగే అవకాశం ఉంటుందని పరిశీలకుల అంచనా. రెండు పార్టీల మధ్య నువ్వా నేనా అన్నట్లు పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేసి పెంచలయ్య స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగితే రెండు పార్టీలకు గట్టి షాక్ తగిలే అవకాశం ఉంది. నెల్లూరు జిల్లాకు స్వతంత్ర అభ్యర్థులు హవా పలుమార్లు కనిపించిన చరిత్ర ఉంది. హేమాహేమీలు బరిలోకి దిగుతున్న కోవూరు నియోజకవర్గం ఇప్పుడు వార్తల్లోకి ఎక్కడం ఖాయం.

కేంద్ర పథకాలకు రాష్ట్ర ప్రభుత్వ స్టిక్కర్లు : కావ్య క్రిష్ణారెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

మిషన్ ద్వారా నాటి పంచాయితీ రాజ్ శాఖ మంత్రిగా నారా లోకేష్ నిధులు తెచ్చి వందల కొలది ట్రాక్టర్ల ద్వారా త్రాగు నీటి సమస్య లేకుండా చేశారని, జగన్ రెడ్డి రాష్ట్ర వాటా నిధులివ్వని కారణంగా జల్ జీవన్ మిషన్ నిధులు విడుదల కాక నేడు రాష్ట్రంలో తాగు నీటి సమస్య తీవ్రమైందన్నారు. డీబీటీకి జగన్ ఇస్తున్న నిధుల్లో సగానికిపైగా కేంద్రం ఇస్తున్నవేనన్నారు. కేంద్ర పథకాలు 94 ఉండగా అందులో జగన్ రెడ్డి 70 పథకాలకు రాష్ట్ర వాటా నిధులు ఇవ్వనందున అవి నిరుపయోగమయ్యాయి అన్నారు. 33 మంది ఎంపీలు ఉన్నా ప్రత్యేకహోదా అడగలేదన్నారు. తన అవినీతి కేసుల వల్ల, అవినాష్ రెడ్డితో చేయించిన వివేకా హత్య వల్ల, కేంద్రం నుండి ఏమీ అడగలేని స్థితి ఏర్పడిందన్నారు. అభివృద్ధి చేసి సంపద సృష్టించే విధానం కాకుండా, మితిమీరిన అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళా తీయించారన్నారు. సంక్షేమ పథకాలకు రాష్ట్ర మొత్తం బడ్జెట్లో చంద్రబాబు 19 శాతం ఖర్చు చేయగా జగన్ రెడ్డి ఖర్చు చేసింది కేవలం 15 శాతం మాత్రమేనన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ చంద్రబాబు 16 లక్షల మందికి ఇవ్వగా జగన్ దాన్ని 9 లక్షల మందికి కుదించారన్నారు. అన్న క్యాంటీన్లు, రైతు రుణమాఫీ, అన్నదాత సుఖీభవ, నిరుద్యోగ భృతి, చంద్రన్న బీమా, పండుగ కానుకలు, విదేశీ విద్య లాంటి 100కి పైగా చంద్రన్న సంక్షేమ పథకాలు జగన్ రద్దు చేశారన్నారు. కావాలనే పింఛన్ల పంపిణీ జాప్యం చేసి శవ రాజకీయాలకు దిగజారిన వ్యక్తి జగన్ అని అన్నారు.అవ్వాతాతల్ని ఎండల్లో తిప్పి అందులో ఎవరైనా చనిపోతే దాన్ని విపక్షాలకు అంటకట్టి శవ రాజకీయం చేసి, ఎన్నికల్లో లబ్దిపొందాలని జగన్ కుట్ర చేశారన్నారు. నాడు ఎన్నికల్లో లబ్దికి బాబాయి వివేకాను చంపించి శవరాజకీయం చేశారు. కోడి కత్తి డ్రామాలాడి ఎన్నికల లబ్ది పొంది రాష్ట్రాన్ని దోచుకున్నారన్నారు. మద్యంలో లక్ష కోట్లు, ఇసుకలో రూ.50 వేల కోట్లు జగన్ లూటీ చేశారని విమర్శించారు. విషపూరిత మద్యం పోసి 35 లక్షల మంది ఆరోగ్యాలు చెడగొట్టాడన్నారు.మిత్రపక్షాల మధ్య చిచ్చు పెట్టే దుష్ప్రచారాలు వైసీపీ చేస్తుందని మండిపడ్డారు. జగన్ దోపిడి, హత్యా రాజకీయాలు, ప్రజలపై వైసీపీ మాఫియాల దాడుల నుండి రాష్ట్రాన్ని కాపాడుకోవాలంటే ఓట్లు చీలకూడదని మిత్రపక్షాలు భావించాయన్నారు. అందుకే మిత్ర పక్షాల మధ్య చిచ్చు పెట్టేందుకు రకరకాల దుష్ప్రచారాలు, రెచ్చగొట్టే రాతలు నీలి మీడియాలో రాయిస్తున్నాడన్నారు. దోపిడీ పాలనను కూలదోస్తామని, సూపర్-6 పథకాలు అమలు చేస్తామన్నారు. బీసీ డిక్లరేషన్, 50 సంవత్సరాలకే పెన్షన్ అమలు చేస్తామని, ప్రత్యేక రక్షణ చట్టంతీసుకొస్తామని అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. జగన్ కుటుంబ దోపిడీ వల్ల, మితిమీరిన అప్పుల వల్ల రాష్ట్రం దివాళా తీసిందన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన చారిత్రాత్మక ఆవశ్యకత ఏర్పడిందన్నారు. కేంద్ర పథకాల ద్వారా నిధులు పొందడానికి, పెట్టుబడులు రాష్ట్రానికి రావడానికి కేంద్ర ప్రభుత్వ తోడ్పాటు అవసరమని, మోడీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ చెప్పినట్లు జగన్ అవినీతి ప్రభుత్వానికి వ్యతిరేకంగా డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటు చారిత్రక అవసరమని తెలిపారు.

టీడీపీ గెలుపుతోనే వైసీపీ అరాచక పాలన అంతం - విపిఆర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు నగరంలోని స్టోన్‌హౌస్‌పేటలో ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశంలో ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణలు మాట్లాడుతూ ప్రజలు ప్రశాంతంగా బతకాలన్నా, రాష్ట్ర భవిష్యత్తు బాగుం డాలన్నా ఈ ఎన్నికల్లో కచ్చితంగా ఎన్డీఏ కూటమి గెల వాలన్నారు. అరాచకపాలనను అంతం చేయాలంటే తప్పకుండా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరముందన్నారు.ముందుగా సభా వేదిక వద్దకు చేరుకున్న వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డినీ, నారా యణని ఆర్యవైశ్య నాయకులు ఘనంగా సత్కరించారు. ఆర్యవైశ్య మిత్రులు ఏర్పాటు చేసిన ఈ ఆత్మీయ సమావేశంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంద న్నారు. ఆర్యవైశ్యులు అంటే నమ్మకానికి నిదర్శనమన్నారు. అనేక మంది ఆర్యవైశ్యులు తనతోపాటు నడుస్తు న్నారని వివరించారు. ఈ ఎన్నికల్లో వైసిపి బెది రింపులు చేస్తూ ఎన్నికల నిర్వహించాలని చూ స్తుందని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులను గెలిపిస్తే తప్పకుండా పెండింగ్ ప్రాజెక్టులన్ని పూర్తయి నెల్లూరు దేశంలోనే ఒక స్మార్ట్ సిటీగా నిలుస్తుందన్నారు.

నగదుమద్యంఅక్రమరవాణాపై నిఘా పెంచాలి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నగదు,మద్యం అక్రమ రవాణాపై నిఘా పెంచాలని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, పోలీసు అధికారులతో జిల్లా కలెక్టర్ ఎన్నికలనిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సార్వత్రిక ఎన్నికలునిర్వహించడానికి ఎన్నికల సంఘం మార్చి18న నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు సజావుగా ప్రశాంతంగా నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఎన్నికల నేపథ్యంలో 18 ప్రాంతాల్లో చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో చెక్ పోస్టులతో పాటు జిల్లా సరిహద్దుల్లో ,జాతీయ రహదారులపై మద్యం, నగదు అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులు ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకు ఒక కోటి 96 లక్షల రూపాయల నగదు, మద్యాన్ని సీజ్ చేయడం జరిగిందని కలెక్టర్ చెప్పారు.జిల్లాలో ఈ నెల18 వ తేదీన ఎన్నికల గజిట్ నోటిఫికేషన్ జారీ చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. జిల్లాలో ఎన్నికలు సమీపంలో ఉన్నందున నగదు మద్యం అక్రమ రవాణాపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అధిక శాతం సీజర్లు చేయాలన్నారు. చెక్ పోస్ట్ తనిఖీలలో పట్టుబడ్డ పది లక్షలరూపాయలలోపు నగదును జిల్లా ట్రెజరీలలోఉంచాలన్నారు.అలాగే 10 లక్షల రూపాయల దాటిన నగదును ఇన్కమ్టాక్స్అధికారులకుసమాచారం ఇవ్వా లన్నారు.తనిఖీలలో పట్టుబడ్డ నగదును 24 గంటల్లోగా డిస్ట్రిక్ట్ గ్రీవెన్స్ కమిటీ ముందు ఉంచి వాటికి ఆధారాలు ఉంటే నగదు తిరిగి ఇవ్వాలన్నారు. తనిఖీలలో పట్టుబడ్డ నగదుకు ఆధారాలు లేనట్లయితే పోలీస్ అధికారులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. చెక్ పోస్ట్ లలో పట్టుబడ్డ నగదును24గంటల్లో గా నిర్ధారించి సంబంధిత వ్యక్తులకు ఇవ్వాలన్నారు. సీజ్ చేసిన నగదును ఇవ్వడంలో ఆలస్యం చేసి ప్రజలను ఇబ్బందులు గురి చేస్తే చర్యలు తప్పు అని అధికారులను ఆదేశించారు.సి విజిల్యాప్ లో వచ్చిన ఫిర్యాదులను వెంటనేపరిష్కరించడానికి చర్యలు తీసుకున్నామన్నారుఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకున్నామని కలెక్టర్ చెప్పారు.ఈనెల10వ తేదీ నుండిఅన్ని నియోజకవర్గాల్లో స్టాటిక్ సర్వేలేన్స్ టీమ్స్ చురుకుగాపని చేయాలని ఆయన అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్.పి కె .ఆరిఫ్ హఫీస్,జాయింట్ కలెక్టర్ సేదుమాధవన్ జిల్లా రెవిన్యూ అధికారిఎస్ లవన్న, నోడల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి అభ్యర్థులు గెలుపుతోనే కందుకూరు సర్వతో ముఖ అభివృద్ధి :బుర్రా

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : స్థానిక 16వ సచివాలయం పరిధిలోని 30వవార్డులో జరిగిన ఎన్నికల ప్రచారంలో బుర్రా మధుసూదన్ యాదవ్ ఆయన సతీమణి బుర్రా లక్ష్మి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లను కలుస్తూ వైఎస్ఆర్సిపి పార్టీ అభ్యర్థులు గెలిస్తేనే కందుకూరు సర్వతోముఖ అభివృద్ధికి అవకాశం ఉందని బుర్రా మధుసూదన్ యాదవ్ ఆయన సతీమణి బుర్రా లక్ష్మి అన్నారు. కందుకూరు ప్రజల అవసరాలను గుర్తించి దివంగత నేత రాజశేఖర్ రెడ్డి మంచినీటి పథకాన్ని అందించారు ప్రస్తుతం పెరిగిన ప్రజల అవసరాలు దృష్ట్యా కెపాసిటీ కూడా పెంచడానికి ప్రయత్నిస్తామని. కందుకూరు అభివృద్ధి చెందాలంటే వైయస్సార్ పార్టీ అభ్యర్థులు విజయ్ సాయి రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ గెలుపుకు సంపూర్ణ మద్దతు తెలియజేయాలని అన్నారు. కందుకూరు అభివృద్ధి కోసం వైసీపీ అభ్యర్థులు గెలుపు ఎంతైనా అవసరం ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు జాజుల కోటేశ్వరావు జనార్ధన స్వామి గుడి చైర్మన్ రావుల కొల్లు బ్రహ్మానందం స్థానిక సచివాలయం వై ప్రభాకరు, బక్కమంతుల అశోకు శ్రీనివాసరెడ్డి ఇట్టా శంకర్ ఇంటూరు మల్లికార్జున జాజుల ప్రభాకర్ మేకన బోయిన కిరణ్ దేవరాజు శ్రీను ఎల్లావులు మురళి వైఎస్ఆర్ నేతలు గణేశం గంగిరెడ్డి, రేణమాల అయ్యన్న పెయ్యల వెంకటరమణయ్య, డి సీ హెచ్ మాలకొండయ్య,రావినూతల రాజు గేరా మనోహర్ నగళ నారయ్య, తానికొండ శ్రీను,షేక్ బికారి, చీమకుర్తి కృష్ణారెడ్డి, జడ కోటయ్య, సంగా నరసింహ,చింతలపూడి సురేష్ మహిళా నాయకురాలు జాజుల రజిని,జాజుల సాయి లక్ష్మి జాజుల లావణ్య, గోగినేని నాగులు శ్రీరామ కుమారస్వామి, కరేటి సుబ్బారావు , చనమాల కోటేశ్వరరావు,షేక్ మస్తాన్వలి, షేక్ రహీం , షేక్ హమీద్, తలపనేని గోపి, జిల్లెలమూడి కోటేశ్వరరావు, దాసరి బాలాజీ , పంది నరసింహం, సయ్యద్ సుభాని, పసుపులేటి వెంకటేశ్వర్లు,షేక్ ఆదిల్, యడ్ల మాధవరెడ్డి, పివీ ముని ప్రసాద్ , సయ్యద్ నశీర్ మహిళా నాయకురాలు ,తలారి ప్రసన్నకుమారి, సంగా రవణమ్మ,షేక్ ఆదామ్బి, జె అంజమ్మ వాయల అంజమ్మ , సన్నిబోయిన మల్లేశ్వరి, సంఘా సునీత, సంఘా సుభాషిని, కుమ్మ రి జ్యోతి,నక్క లక్ష్మమ్మ,నక్క పద్మావతి తదితరులు పాల్గొన్నారు. వార్డు నాయకులు గజమాలలతో సత్కరించి బాణాసంచి కాల్చి ఘన స్వాగతం పలికారు .

నేడు బొల్లినేని ఇఫ్తార్ విందు

విశాలాంధ్ర-ఉదయగిరి: రంజాన్ పవిత్ర మాసంలో ముస్లింలకు ఇఫ్తార్ విందును టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు బొల్లినేని వెంకట రామారావు రంజాన్ మాసం పరమార్ధాన్ని చాటుతూ ఉపవాసం ఉంటున్న ముస్లిం సోదరి, సోదరులందరికీ మంగళవారం సాయంత్రం 5.30 గంటలకు ఉదయగిరి పట్టణంలోని చిన్నమసీదు ప్రాంగణంలో ఇఫ్తార్ విందు ఇస్తున్నారు.

ఓటమి భయంతోనే వైసిపి అసత్య ప్రచారం:కాకర్ల సురేష్

విశాలాంధ్ర-ఉదయగిరి : ఓటమి భయంతోనే వైసిపి నాయకులు సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారం చేస్తున్నారని వాటిని తిప్పి కొట్టాలని నియోజకవర్గ తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ పేర్కొన్నారు. సోమవారం వింజమూరు మండలంలోని చాకలి కొండ జనార్ధన పురం పంచాయతీలలో పల్లె పల్లెకు కాకర్ల ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా గ్రామ పంచాయతీల ప్రజలు బాణాసంచాలు పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు గ్రామాలలోని ప్రతి ఇంటికి తిరిగి సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగు దేశాన్ని గెలిపించాలని కాకర్ల సురేష్ అభ్యర్థించారు. ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ పురిటిగడ్డ పై మమకారంతో జీవితాల్లో వెలుగులు నింపేందుకు వచ్చానని ఒక్క అవకాశం ఇచ్చి ఆశీర్వదించండి కొన్ని జీవితాలు మారుస్తానని ఈ ప్రాంతాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు.తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో చేసిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తుందని వైఎస్ఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులు ఊబిలోకి నెట్టిందన్నారు రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధినేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మరోమారు రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసుకొని రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు అన్నారు చాకలకొండ గ్రామపంచాయతీలోని పొలాలలో డాక్టర్ నడిపి డ్రైవర్ల కష్టాలను అడిగి తెలుసుకున్నారు మరో రెండు నెలలు ఆగితే తెలుగుదేశం ప్రభుత్వం వస్తుందని అప్పుడు వ్యవసాయాన్ని పండగ చేసుకుందామని రైతులకు భరోసా కల్పించారు నెల్లూరు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారిని అదేవిధంగా అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ సైకిల్ గుర్తుపై ఓటు ముద్ర వేసి గెలిపించాలని కోరారు. ఏ మాత్రం పొరపాటు జరిగిన రాష్ట్రం అంధకారం అవుతుందని పిల్లల జీవితాలు ప్రశ్నార్ధకంగా మారుతాయి అని అన్నారు. ప్రతి పల్లెలో టిడిపి నాయకులు అభిమానులు కాకర్ల సురేష్‌ను శాలువా గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి మాజీ కన్వీనర్ గూడా నరసారెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ దంతులూరు వెంకటేశ్వరరావు జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ మాజీ ఎఫ్సీఐ డైరెక్టర్ అంకినపల్లి ఓబుల్ రెడ్డి సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి గణపం సుదర్శన్ రెడ్డి ఆరికొండ శ్రీనివాసులు బయ్యపు రెడ్డి కేశవులురెడ్డి జనసేన మండల అధ్యక్షులు బండారు సత్యనారాయణ స్థానిక మాజీ సర్పంచ్ రమణారెడ్డి సర్పంచ్ సుబ్బలక్ష్మి వెంకటేశ్వర్లు మబ్బు బుచ్చయ్య దిండు మహేష్ దిండు వీరనారాయణ ఎస్ చెంచయ్య కేశవులు కే మాలకొండయ్య పి మాల్యాద్రి కే మాల్యాద్రి ఏలూరు గురవయ్య కాకర్ల హుస్సేన్ నాయుడు బత్తిన వెంకటేశ్వరరావు కాకర్ల మాల్యాద్రి షేక్ రసూల్ జి వెంకటేశ్వర్లు ఎస్టి ఖజా సయ్యద్ చుంచు మల్లికార్జున అడుసు మళ్ళీ తిరుపాలు వెంకటేశ్వర్లు చెరుకూరు వెంకటేశ్వర్లు పత్తిపాటి కృష్ణయ్య చెరుకూరి నాగేంద్రబాబు జి మాల్యాద్రి మాలకొండయ్య గున్న వెంకటయ్య నాయకులు తలప నేనీ వెంగయ్య బి గోపాలు పుల్లయ్య చెంచయ్య బసయ్య మండల, గ్రామాల నేతలు జనసేన బిజెపి తెలుగుదేశం కార్యకర్తలు అభిమానులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కంటైనర్ టెర్మినల్ మూతపడింది.. కాకాని రాజీనామా చేయాలి

విశాలాంధ్ర-ముత్తుకూరు : అదాని కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్ మూతపడితే తాను తన మంత్రి పదవికి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ముందుండి పోరాటం చేస్తానని హామీ ఇచ్చిన మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కంటైనర్ టెర్మినల్ చెన్నైకి డిసెంబర్ 31 నాటిక తరలి వెళ్ళిపోయింది. నువ్వు ఎందుకు ఇంకా రాజీనామా చేయలేదు వెంటనే రాజీనామా చెయ్యి,నువ్వు చెప్పిన మాటే ,నువ్వు ఇచ్చిన హామీ నెరవేర్చు అని టిడిపి సర్వేపల్లి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డినీ డిమాండ్ చేశారు. సర్వేపల్లి నియోజకవర్గం, తెలుగుదేశం పార్టీని ఓడిన, గెలిచిన విడిచిపెట్టి పారిపోలేదని సోమిరెడ్డి సోమవారం వల్లూరు పంచాయతీ చుట్టుగుంట గ్రామంలో తెలిపారు. తాను వచ్చే ఎన్నికల్లో సర్వేపల్లి లో గెలుపొందాక తప్పనిసరిగా మత్స్యకారేతర ప్యాకేజీ మిగిలిన 18 వేల రూపాయలు ఇంటింటికి పంపిణీ చేసే బాధ్యత తనదేనని ఆయన తెలిపారు. అలాగే జిల్లాలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న స్థితిలో కూడా తాము జిల్లా అంతట పంటలు వేయించామని అప్పట్లో రైతులు ఎంతో సంతోషపడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్ష కార్యదర్శులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, మల్లికార్జున యాదవ్, నాయకులు అక్కయ్య గారి ఏడుకొండలు, పల్లికొండ సీనయ్య, ముని రెడ్డి, కొత్తపల్లి రమేష్, సతీష్ నాయుడు, భాస్కర్ రెడ్డి, షఫీ ఉల్లా, విజయులు రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, బిజెపి నాయకులు రవీందర్ రెడ్డి, సంపత్ కుమార్ రెడ్డి, జనసేన నాయకులు సురేష్ నాయుడు, గణపతి తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు క్రోధినామ సంవత్సర ఉగాది వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : కొండాయపాళెంలోని నగర పాలక ప్రాథమిక పాఠశాలలో సోమవారం ముందస్తు క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యం భాస్కర్ రావు ఉగాది పచ్చడిని విద్యార్థులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు సంవత్సరాది చైత్ర శుద్ధ పాడ్యమితో ఆరంభమవుతుంది. ఈ పండుగను ఉగాది పేరుతో జరుపుకుంటారు. తెలుగు వారితో పాటు మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడులోనూ వేర్వేరు పేర్లతో ఉగాదిని జరుపుకుంటారు. ఉగాది రోజున పచ్చడికి విశేష ప్రాధాన్యత ఉంది. తీపి, పులుపు, కారం, ఉప్పు, వగరు, చేదు కలసిన షడ్రుచుల సమ్మేళనం ఇది. దీన్ని మామిడి, చింతపండు,వేప, బెల్లం వంటి పదార్థాలతో తయారు చేస్తారు. అవసరమైతే కొన్ని పళ్లను కూడా చేర్చుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరీష్,రాశి,విద్యార్థులు పాల్గొన్నారు.

జీసస్ ఆశీస్సులు అందరిపై ఉండాలి - విపిఆర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: జీసస్ ఆశీస్సులు ఏడు నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్న ప్రతి అభ్యర్థి పై, అదే విధంగా ఎంపీగా పోటీ చేస్తున్న తన ఉండాలని నెల్లూరు పార్లమెంటు ఎన్డీఏ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. నగరంలోని కస్తూరి దేవి గార్డెన్స్ లో నిర్వహించిన నెల్లూరు జిల్లా క్రైస్తవ సంఘ కాపరుల ఆత్మీయ సమావేశంలో రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూజిల్లాను, నెల్లూరు సిటీని, రూరల్ ప్రాంతాలను డెవలప్ చేసు కోవాలి అంటే తప్పకుండా మమ్మల్ని మీరు ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేసి నాయకులకు ఆశీర్వాదాలు అందించారు.

అక్కంపేట టిడిపిలో చేరికలు

విశాలాంధ్ర-మనుబోలు: మం డలం అక్కంపేట గ్రామంలో 25 కుటుంబాలు టిడిపిలో చేరాయి షేక్ అమీర్ భాష పూండ్ల బ్రదర్స్ దశరథ రామ్ రెడ్డి ,రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొని 25 కుటుంబాల వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమీపిస్తున్న కొద్దీ టిడిపిలోకి ఉధృతం పెరిగాయని అన్నారు. ఈసారి ఎన్నికల్లో వైసిపి మట్టి కల్పించి పోతుందని అన్నారు. కాకాని తోడేరికే పరిమితం కానున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కోదండరామిరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, ఆంజనేయులు ,స్థానిక టిడిపి నాయకులతో పాటు మండల నాయకులు :గాలి రామకృష్ణారెడ్డి, పొన్నూరు రామకృష్ణయ్య, సాని వెంకటరమణయ్య, దండు చంద్రశేఖర్ ,శివుడు రాజ గౌడ్ ,అంకయ్య గౌడ్, పాల్గొన్నారు.

పెంచలకోన నుండి నేదురుమల్లి ఎన్నికల శంఖారావం

విశాలాంధ్ర -రాపూరు : వేంకటగిరి నియేజకవర్గ వైసిపి అభ్యర్థి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి సోమవారం రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్రం లో రాపూరు మండల వైఎస్ ఆర్ సిపి ప్రముఖులు రాపూరు మా ర్కెటింగ్ కమిటి మాజీ చెర్మన్ పాప కన్ను మధుసూదన్ రెడ్డి పర్యవేక్షణలో ప్రచారం సాగింది. మండల వైఎస్ఆర్ సిపి అధ్య క్షులు పాప కన్ను దయాకర్ రెడ్డి,జెసి ఎస్ ఇంచార్జీ దందొలు లక్ష్మీనారా యణ,మండల వ్యవసాయ సలహా మండలి చెర్మన్ ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్ర దేవ స్థాన పాలకవర్గ చెర్మన్ నెల్లూరు రవీంద్రారెడ్డి,శ్రీకి రెడ్డి శశిధర్ రెడ్డిఅద్వార్యంలో పెనుశిల లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకోని అర్చకులు,వేధ పండితులు మంత్రోచ్ఛారణలతో పూజలు నిర్వహించారు. ఎన్నికల ప్రచార శంఖారావం పూరించారు. పెంచలకోన లోని దుకాణ దారులతో,అర్చకుల కుటుంబ సభ్యుల ఇంటింటా తిరిగారు. జగనన్న అందించిన సంక్షేమ ఫలాల గురించి వివరిస్తూ వేంకటగిరి నియోజకవర్గ శాసన సభ్యునిగా ఎంఎల్ఏ గా న న్ను, పార్లమెంట్ సభ్యులుగా గురు మూర్తిని ఫ్యాన్ గుర్తుకు మీ పవిత్రమైన ఓటు వేసి అత్యదిక మెజారిటీతో గెలింపాంచాలని తెలియజేశారు. ఎన్నికల ప్రచార నగారా మోగించారు.తదనంతరం రాపూరు మండల పరిధిలోని పంగిలి ఎగువ పంగిలిలో స్థానిక వైసిపి నాయకులు పిల్లి వేంకటేశ్వర్లు, తమ్మిశెట్టి లక్ష్మయ్య,వల్లెపు పెద్ద అబ్బయ్య,వల్లెపు వేంకటాద్రి, మది రా సుబ్బయ్యఅద్వార్యంలో మహీళల హరుతులతో తిన్‌మార్ వాయిద్యాలతో,మెరుమెట్లు గోలిపే బాణా సంచారాలతో అట్టహాసంగా నేదురుమల్లి రాంకుమార్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఎర్ర టెండలను కూడా లెక్క చెయ్యకుండామహిళలు,యువకులు నేదురుమల్లితో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ ప్రచారంలో మండల వైస్ ఎంపిపి పోలంరెడ్డి పెంచల రెడ్డి, రాంకూరు దుగ్గిరెడ్డి నార సింహరెడ్డి,పె నుబర్తి కొప్పుల లీలామోహన్ రెడ్డి, గోనుపల్లి మాజీ సర్పంచ్ నెల్లూరు శివకుమార్ రెడ్డి, తెగచర్ల బొడ్డు మధు సూదన్ రెడ్డి, గోళ్ళకొండయ్య, సత్తు పెంచాలి స్వామి,ఎంపిటిసి ఈగా బుజ్జి రెడ్డి, సైదాదుపల్లి బొమ్మిరెడ్డి రమణారెడ్డి, ఎ లుగోను శ్రీదర్ రెడ్డి,బోజ్జన పల్లి కృష్ణారెడ్డి,సిద్ద వరం మాజీ సర్పంచ్ కయ్యూరి మొరళీ మోహన్ రెడ్డి, తానం చర్ల బాలకృష్ణా రెడ్డి,వలస రమెష్ రెడ్డి, రవీంద్రారెడ్డి, యువ నాయకుడు బొడ్డు అవినాష్ రెడ్డి మండల నాయకులు,స్థానిక నాయ కులు పాల్గొన్నారు.

అధునాతన పద్ధతుల్లో రూపకల్పన

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : నూతనంగా అధునాతన ఫీచర్లతో రోల్ ఓవర్ మిటిగేషన్ సురక్షితమైన డ్రైవింగ్ అనుభవాన్ని నిర్ధారిస్తాయని, కిర్లోస్కర్ మోటర్ సేల్స్ సర్వీస్ యూజ్డ్ కార్ నిర్వాహకులు మనోహర్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. క్రూయిజర్ టైజర్ పవర్ ప్యాక్డ్ పనితీరు, అత్యుత్తమ శ్రేణి ఇంధన సామర్థ్యం, అద్భుతమైన బాహ్య రూపాన్ని మిళితం చేసిందని తెలిపారు. ఆకర్షణీయమైన శైలిని ఇష్టపడేవారి కోసం రూపొందించబడిందని తెలిపారు. భారతదేశంలో తమ బలమైన మరియు పూర్తి శ్రేణి వైవిధ్యమైన లైనప్‌కు డైనమిక్ జోడింపుగా విడుదల చేసినట్లు తెలిపారు. టైజర్ ఆధునిక స్టైలింగ్, అత్యాధునిక ఫీచర్లు మరియు సాంకేతికతలను కలిగి ఉందని తెలిపారు. భారతీయ మార్కెట్ ఎల్లప్పుడూ ముఖ్యమైనదని తెలిపారు.

అధిక మెగావాట్ల సామర్థ్యం లక్ష్యం

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : తొలి దశలోనే అత్యధిక మెగావాట్ల సామర్థ్యం కోసం ప్రణాళిక రూపకల్పన చేసినట్లు, షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ నిర్వాహకులు శరత్ చంద్ర సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధిక సామర్థ్యం కోసం కోట్ల రూపాయల వ్యయంతో ఉత్పత్తి జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా రామాయపట్నంలో ప్రపంచంలోని మొట్టమొదటి, పీవీ మాడ్యూల్ ఉత్పత్తిని ఇండోసోల్ సోలార్ ప్రారంభించిందని తెలిపారు. వేలమంది ఈ ప్రాజెక్టులో ఉపాధి పొందేందుకు అవకాశం ఉందని తెలిపారు. తమ అనుబంధ సంస్థ అయిన ఇండోసోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ అత్యాధునిక సోలార్ పీవీ మాడ్యూల్ తయారీ కేంద్రం నుండి ఉత్పత్తిని చేయనున్నట్లు తెలిపారు. పూర్తి ఆటోమేటెడ్, సోలార్ పీవీ మాడ్యూల్‌లను తయారు చేయడానికి రూపొందించినట్లు తెలిపారు.

బి ఆర్ ఆక్స్ ఫర్డ్ స్కూలు లో ..ముందస్తు ఉగాది వేడుకలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : పట్టణంలోని పామూరు రోడ్లో గల బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలంపియాడ్ పాఠశాలలో సోమవారం ముందస్తుగా ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగువారి నూతన సంవత్సరం సందర్భంగా ఉగాది లక్ష్మి పూజ చేసి బాలబాలికలకు షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడిని పంచిపెట్టారు. విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయ వస్త్రాలతో ప్రాంగణాన్ని అలరించారు. ఈ సందర్భంగా ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ శ్రీ ఉన్నం భాస్కర రావు గారు మాట్లాడుతూ..తెలుగువారి తొలి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని అందరికీ ఆయురారోగ్య, ఐశ్వర్యాలు కలగజేయాలని భగవంతుణ్ణి ప్రార్థించారు.పాఠశాల డైరెక్టర్ శ్రీ బాల భాస్కర రావు గారు మాట్లాడుతూ..ఉగాది పచ్చడి లా మానవ జీవితం కూడా షడ్రుచుల లాగే అనేక అంశాల సమ్మేళనమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ శ్రీ ఉన్నం భాస్కర రావు,కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు,డైరెక్టర్స్ జి.బాల భాస్కర రావు,బి.నరేంద్ర బాబు,తదితర ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

మండలంలో రాజేష్ సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర-గుడ్లూరు: నెల్లూరు పార్లమెంటు టిడిపి ఉపాధ్యక్షులు, యువ నాయకులు ఇంటూరి రాజేష్ సోమవారం గుడ్లూరు మండలంలో సుడగాలి పర్యటన చేశారు. బసిరెడ్డిపాలెం, చెంచిరెడ్డిపాలెం, మొగుళ్ళూరు, నాయుడు పాలెం స్వర్ణాజిపురం, మోచర్ల తదితర గ్రామాలలో పర్యటించి ఆ గ్రామ నాయకులను మర్యాదపూర్వకంగా కలిశారు. బసిరెడ్డిపాలెం చెంచిరెడ్డి పాలెంలో మాలకొండా రెడ్డి, మల్లికార్జున,తిరుపాలు, మొగుళ్ళూరులో హరి బాబు, నరేష్, మోచర్లలో మద్దసాని శ్రీను, రాంబాబు, రవి,టి.శ్రీను, స్వర్ణాజిపురంలో నాగేశ్వరరావు, మాలకొండయ్య ,వేణు, నాయుడుపాలెంలో వీరంరాజు, మల్లి, తదితర నాయకులను లిఇంటూరి రాజేష్ మర్యాదపరంగా కలిశారు. ఆయన వెంట పలువురు టిడిపి నాయకులు తదితరులున్నారు.

వైసీపీలో చేరిన ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఆమ్ ఆద్మీ పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు గుర్రంకొండ సర్దార్,నెల్లూరు రూరల్ అసెం బ్లీ ఇంచార్జ్ మురళీకృష్ణలతో పాటు ఆ పార్టీ కార్యకర్తలు నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి విజయసాయిరెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన విజయసాయిరెడ్డి. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు మా పార్టీలోకి చేరుతున్నారు అన్ని వర్గాల వారు సామాజికంగా ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి జగన్ అనేక సంక్షేమ కార్య క్రమాలు అమలు చేస్తున్నారు. నచ్చి చాలామంది మా పార్టీలోకి రావడం వే కాకుండా రామన్న ఎన్నికలలో మా పార్టీ గెలుపుకు కృషి చేస్తున్నారని విజయసాయిరెడ్డి తెలిపారు.

తెలుగు దేశం పార్టీ ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు మండలంలోని తెగచర్ల గోనుపల్లి పంచాయతీ పరిధిలో మంగళవారం ఇంటింటా మండల నాయకులతో, స్థానిక నాయకులతో ప్రతి ఇంటింటికి తిరుగుతూ నారా చంద్రబాబు నా యుడు సిఎం అయితె అయన ప్రవేశపేట్టె పథ కాలు వివరిస్తు ఏప్రిల్ నుండె పెన్షన్ లు నాలుగు వేలు (ఏప్రిల్, మే,జూన్ నెలల 3 వెలు కలిపి జూలైలో 7వేలు)ఇవ్వడం జరుగుతుందని, వికలాంగులకు 6వెలు పెన్షన్‌లు ఇవ్వడం జరుగు తుందన్నారు. వెమెమి పథకాల్లో ఇంటింటా తిరిగి ప్రచారంచెస్తు వెంకటగిరి నియేజక వర్గ అభ్యర్థి సాయి లక్ష్మి ప్రియ సైకిల్ గుర్తు పై ఓటు వెయ్యాల ని ఇంటింటా ప్రచారం లో కరపత్రా లను పంపిణి చెయడం జరుగు తుందని ఈ కార్యక్రమంలో మండల స్థానిక నాయకులు,బూతు కన్వీనర్లు యూనిట్ ఇంచార్జీలు,గ్రామ పార్టీ అద్యక్షులు టీడీపీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పాల్గోనా లను మండల టీడీపీ అధ్యక్షులు దందొలు వేంకటేశ్వర రెడ్డి కోరారు.

స్నేహితునికి స్నేహితుల చేయూత

విశాలాంధ్ర-ఉదయగిరి : స్నేహితుని ఇంట్లో పండుగకు తోటి మిత్రులు చేయూత అందజేశారు. సోమవారం స్థానిక పట్టణంలో తమతో పాటు కలిసి చదువుకున్న, తమతో కలిసి మెలిసి తిరిగిన తమ చిన్న నాటి స్నేహితుడు హుస్సేన్ బాషా ఇంట్లో పండుగ కోసం తన స్నేహితులు పదవ తరగతి 1993 బృందం చేయుత అందించారు. హుస్సేన్ బాషా ఆరోగ్యం పూర్తిగా దెబ్బతిని ఎలాంటి పని చేయలేని పరిస్థితిలో ఉన్నాడని తెలుసుకొని బాల్య స్నేహితులు హుస్సేన్ బాషా తలుపు తట్టారు. 1993బృందం లో కొందరు కలిసి 8500 రూపాయలు పండుగ ఖర్చుల కోసం అందచేశారు. ప్రతీ మిత్ర బృందం లోనూ ఉన్న వాళ్లు లేని వాళ్లు ఉంటారు కానీ మనసున్న వాళ్లు అరుదుగా ఉంటారు. సాయం ఎంత అనేదానికంటే అవసరానికి ఆదుకోవటం చాలా గొప్ప ఈ సంఘటన మరి కొందరికి స్ఫూర్తినిస్తుందన్న ఉద్దేశంతో ఈ సహాయాన్ని బయటకి చెప్పామన్నారు.మున్నా, పజిల్, సుభాని, నసిర్ సయ్యద్ సుభాని, ఖాజామిత్రులు పాల్గొన్నారు.

నాగమాంబాపురంలో విపిఆర్ దంపతుల ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : వేమిరెడ్డి దంపతుల ఎన్నికల ప్రచారం ఉధృతంగా సాగుతోంది. కోవూరు నియోజకవర్గంలోని బుచ్చి మండలం నాగమాంబాపురం, పాత కొండూరు పాలెం, కొట్టాలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలుగు దేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి పోలంరెడ్డి దినేష్ రెడ్డి, ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలతో కలిసి వేమిరెడ్డి ప్రశాంతి ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు అందిస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా వేమి రెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలకు పరిష్కారం చుపుతామన్నారు. డ్రైనేజ్ సమస్యలు తీర్చుతామన్నారు. స్మశాన వాటికకు ప్రహరీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పంట కాలువలను పూడిక తీసి మరమ్మతులు చేయిస్తామని చెప్పారు. ప్రచారంలో భారీగా నాయకులూ కార్యకర్తలు అభిమానులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అసహజ పద్ధతుల్లో కాయలు పండిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : అసహజ, కృత్రిమపద్ధతుల్లో పండ్లను తయారు చేసి విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ హెచ్చరించారు. స్థానిక చిన్న బజారులోని ఫ్రూట్స్ మార్కెట్ ను సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వివిధ దుకాణాల్లో కార్బైడ్ వినియోగించి కృత్రిమంగా పండిస్తున్న మామిడి, అరటి పండ్లను స్వాధీనం చేసుకుని నోటీసులు జారీ చేశారు. అదేవిధంగా పండ్లలో తీపి చేరేందుకు, రంగువచ్చేందుకు వినియోగిస్తున్న వివిధ రసాయనాలను కూడా గుర్తించి దుకాణాల యజమానులకు జరిమానాలువిధించారు.అసహజ పద్ధతుల్లో పండ్లను తయారు చేయడం, ఆహారాన్నికల్తీచేయడం, విక్రయించడం చట్టవ్యతిరేకమైనచర్యలని డాక్టర్ హెచ్చరించారు. ఫ్రూట్స్ మార్కెట్ అసోసియేషన్సభ్యులు సహకరించి సమాచారం అందించాలని, నిబంధనలు ఉల్లంఘించే విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని డాక్టర్ హెచ్చరించారు.

ఆదాలనగర్ మత్స్యకారులు టిడిపిలో చేరిక

విశాలాంధ్ర-ముత్తుకూరు :ముత్తుకూరు ఆధార్ నగరకు చెందిన 9 మత్స్యకార కుటుంబాలు నెల్లూరులోని సోమిరెడ్డి నివాసంలో వైసీపీ నుండి టిడిపిలో చేరినట్టు టిడిపి మత్స్యకార విభాగం సర్వేపల్లి నియోజకవర్గ ఇన్చార్జి అక్కయ్య గారి ఏడుకొండలు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో వైసీపీ నుండి అనేకమంది సోమిరెడ్డికి మద్దతుగా టిడిపిలో చేరుతున్నారు. రాను ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గెలుపునకు కామంత కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి నీలం మల్లికార్జున యాదవ్, తెలుగు యువత నాయకులు ఈపూర్ ముని రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాకాణీని తోడేరుకు పరిమితం చేసేందుకు సర్వేపల్లి సిద్ధం: సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర -మనుబోలు: కాకాణి తోడేరుకు పరిమితం చేసేందుకు సర్వేపల్లి ప్రజలు సిద్ధంగా ఉన్నారని సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన మనుబోలు మండలం అక్కంపేటలో గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అక్కంపేట గ్రామంలో ప్రతి కార్యకర్త పై కేసులు పెట్టారని వారికి వారి కుటుంబాలకు అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. అంతేకాకుండా తెలుగుదేశం కార్యకర్తలకు సంక్షేమ పథకాలు తొలగించడం ఏమిటని ప్రశ్నించారు. సర్వేపల్లి నియోజకవర్గంలో కాకాని పని అయిపోయిందని విమర్శించారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలకు మహిళల నుండి విశేషాలు స్పందన వస్తుందని అన్నారు. పూర్తి చేసి ఓట్లు అడుగుతానని చెప్పి ఏ ముఖం పెట్టుకొని కాకాని ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. సోమిరెడ్డి కాకానిపై పెట్టిన కేసు త్వరలో విచారణ జరగబోతుందని తెలిపారు. సర్వేపల్లిలో ఎమ్మెల్యేగా గెలిచి నాలుగోసారి మంత్రిగా సోమిరెడ్డి ప్రమాణ స్వీకారం చేయబోతున్నా రన్నారు. సర్వేపల్లిలో సోమిరెడ్డి రాష్ట్రంలో చంద్రబాబు గద్దెనెక్కడం ఖాయమన్నారు. అదేవిధంగా పెద్ద ఎత్తున వైసీపీ నుండి టిడిపిలోకి చేరికలు సాగాయి వారిని కండువాలు కప్పి రాజగోపాల్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో షేక్ అమీర్ భాషా, కోదండరామిరెడ్డి, ఎనమడుగు వేణుగోపాల్ రెడ్డి,పూండ్ల బ్రదర్స్ రామ్మోహన్ రెడ్డి,ధసరద రామిరెడ్డి, చేపల కృష్ణయ్య ఆంజనేయులు పాలయ్య రాపూర్ జంక్షన్ సునీల్ శ్రీనివాసులు శ్రీనివా సులు చాన్ భాష మండల అధ్యక్షులు గాలిరామకృష్ణారెడ్డి, పొన్నూరు రామకృష్ణయ్య, వెంకటరమణారెడ్డి, రాయపాటి కిరణ్,సాని వెంకట రమణయ్య,దండు చంద్రశేఖర్ రెడ్డి,వేణు రెడ్డి, అంకయ్య గౌడ్,యానాదనాయుడు, దగ్గోలురామిరెడ్డి, రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సంపద సృష్టి ప్రజాసంక్షేమం చంద్రబాబుకే సాధ్యం :కావ్యక్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర - కావలి : తెలుగుదేశం పార్టీకి సంపద సృష్టించడం తెలుసునని అలా పెరిగిన ఆదాయాన్ని ప్రజల సంక్షేమం కోసం ఖర్చు చేయడం చంద్రబాబు నాయుడుకే సాధ్యమని కావలి టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. సోమవారం కావలి పట్టణం ఒకటవ వార్డు మద్దూరుపాడులో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ సంక్షేమానికి అన్న సీనియర్ ఎన్టీఆర్ బ్రాండ్ అంబాసిడర్ అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత 20 లక్షల ఉపాధి అవకాశాలు లేదా నెలకు రూ. 3000 నిరుద్యోగ భృతి అందిస్తామన్నారు. యువతకు మెగా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు. స్కూల్కి వెళ్ళే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ. 15,000 ప్రతి రైతుకు ఏటా రూ. 20,000 ఆర్థిక సాయం ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, 18 ఏళ్లు నిండిన ప్రతి స్త్రీకి నెలకు రూ. 1,500 మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వృద్ధులు, వితంతువులకు నెల ఒకటో తేదీన ఇంటి వద్దకే రూ.4 వేల పింఛను ఇస్తామన్నారు. పెంచిన పింఛన్లను ఏప్రిల్ నుంచి పరిశీలించి జూన్లో పెంచిన పింఛన్లను అందజేస్తామన్నారు. పింఛన్ల విషయంలో వైఎస్సార్సీపీ శవ రాజకీయాలు చేసిందన్నారు. ఆర్టీసీలో మహిళా కండక్టర్లకు అవకాశం కల్పించారన్నారు. ఒక ట్రాక్టర్ ఇసుక ధర ఇప్పుడు వైఎస్సార్సీపీ హయాంలో రూ. 5000గా ఉందని, మన కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తామని తెలిపారు. గత ఐదేళ్లుగా వైఎస్సార్సీపీ అరాచకాలు శృతి మించాయన్నారు. మైనార్టీలపై వైఎస్సార్సీపీ చేస్తున్న అరాచకాల వల్ల మిస్బా, అబ్దుల్ సలీమ్ల కుటుంబం కూడా ప్రాణాలు కోల్పోయాయన్నారు. గురజాలలో మైనర్ ముస్లిం బాలికపై అత్యాచారం చేసిన నిందితుడిపై సరైన చర్యలు లేవన్నారు. పేద ప్రజలకు టీడీపీ హయాంలో 12 లక్షల 50 వేల టిడ్కో ఇళ్లు కట్టించామని, జగన్ రెడ్డి రాష్ట్రంలోకి గంజాయి, జె బ్రాండ్ మద్యం, డ్రగ్స్ తీసుకొచ్చారన్నారు. రక్షిత మంచినీటి పథకం కింద ప్రతి ఇంటికి తాగునీరుని అందిస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే చీప్ లిక్కర్ను నిషేధిస్తామన్నారు.

ఓటును నమోదు చేసుకోండి కాకర్ల సురేష్

విశాలాంధ్ర-ఉదయగిరి : రాష్ట్ర ఎన్నికల కమిషన్ 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఈనెల 14 వరకు ఓటును నమోదు చేసుకోవచ్చని ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కాకర్ల సురేష్ పేర్కొన్నారు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు వింజమూరు మండలం బొమ్మల చెరువులోని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ప్రధాన కార్యాలయంలో ఓటరు నమోదు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. నూతనంగా ఓటు నమోదు చేసుకునేవారు ఆధార్ కార్డు పాస్పోర్ట్ సైజ్ ఫోటో స్టడీ సర్టిఫికేట్ లేదా రేషన్ కార్డ్ జిరాక్స్ ఇంటి నెంబర్ ఫోన్ నెంబర్తో రావాలని ఆయన కోరారు. 9063616330 అనే నెంబర్కు సంప్రదించాలని కోరారు. ఓటు అందరి హక్కు ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.

ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: ఎమ్మెల్సీ, కంచర్ల శ్రీకాంత్ ప్రకాశం నెల్లూరు చిత్తూరు ప్రజలకు శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఉగాది పండుగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఎమ్మెల్సీ శ్రీకాంత్ తెలిపారు. కోధి నామ సంవత్సరంలో ప్రతి ఒక్కళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రతి ఒక్కరికి శుభం కలగాలని శ్రీకాంత్ ఆకాంక్షించారు.

అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు- యస్పి ఆరీఫ్ హాఫీజ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : జిల్లాలోకి ప్రవేశించే అన్ని మార్గాలలో చెక్ పోస్ట్లను ఏర్పాటు చేసి నిరంతరం వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం, నాటు సారా, గంజాయి మొదలగు ఇతర అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు.తగిన రశీదులు లేకుండా అక్ర మంగా తరలిస్తున్న రూ.72,000 నగదునుకండలేరు పరిధిలోస్వాధీనం చేసుకున్నారు. కొడవలూరు పరిధిలో 30,అల్లూరు-13, బాలాజీ నగర్-10, ఎస్ఈబీ-204 బాటిల్స్, మొత్తం 257 మద్యం బాటిల్స్, సుమారు విలువ 39,786 లను సీజ్ చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్ననేపథ్యంలో ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్ళేటప్పుడు50వేలకు మించినగదు,ఎక్కువ నగలు తీసుకెళ్లొద్దని, ఒకవేళ అవసరాల రీత్యాతీసుకెళ్తే సంబంధిత ఆధారాలు, ధృవీకరణ పత్రాలను అధికారులకు చూపించాలి.సమస్యాత్మక పోలింగ్ కేం ద్రాలుఉన్న ప్రాంతాలలోరూట్ మార్చ్,నిర్వహించి,ప్రజలకుస్వేచాయుత వాతావరణం, భద్రతాభావం కల్పిస్తున్న నెల్లూరు పోలీసులు.ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అందరూ తప్పనిసరిగా పాటించాలి. ఎక్కడైనా ఎన్నికల నియమావళిని అతిక్రమించిన యెడల సి-విజిల్ యాప్ ద్వారా, టోల్ ఫ్రీ నంబర్ డయల్ 112 లేదా దగ్గరలోని సంబంధిత పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయవచ్చు.అందించిన వారివివరాలు గోప్యంగా ఉంచబడుతుందని ఎస్ పి తెలిపారు.

ఉగాది పండుగ శుభాకాంక్షలు-ఇంటూరి నాగేశ్వరరావు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :కందుకూరు నియోజకవర్గ ప్రజలందరికీ తెలుగు సంవత్సరాది ఉగాదికి ఇంటూరి నాగేశ్వరరావు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పచ్చడిలో షడ్రుచులు ఉన్నట్లే, జీవితంలోనూ కష్టసుఖాలు ఉంటాయని ఈ పండుగ మనకు తెలియచేస్తుందన్నారు. నూతన సంవత్సరంలో మీరు తలపెట్టబోయే పనులన్నీ విజయవంతం కావాలని, అందరి లోగిళ్ళలో సుఖ సంతోషాలు ఉప్పొంగాలని ఉగాది శుభాకాంక్షలు ప్రజలకు తెలియజేశారు.

ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఇంటూరి రాజేష్

విశాలాంధ్ర -కందుకూరు రూరల్ : కొత్త సంవత్సరంలో ప్రజల ఆశలు ఆకాంక్షలన్నీ నెరవేరాలని ఆకాంక్షించిన ఇంటూరి రాజేష్ తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు టిడిపి ఉపాధ్యక్షులు యువ నాయకులు ఇంటూరి రాజేష్ కందుకూరు నియోజకవర్గం ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు .నేటి నుంచి శ్రీ క్రోధి నామ తెలుగు సంవత్సరం ప్రారంభం కానుంది. కొత్త సంవత్సరంలో ప్రజలకు శుభం కలగాలని, ప్రజల ఆశలు ఆకాంక్షలన్నీ నెరవేరాలని ఆకాంక్షించారు. కొత్త సంవత్సరంలో కాలం కలిసి రావాలని, సమృద్ధిగా వానలు కురిసి, రైతుల ,రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని అభిలషించారు. నూతన సంవత్సరంలో కందుకూరు నియోజకవర్గంతో పాటు రెండు తెలుగు రాష్ట్రాలు అన్ని రంగాల్లో మెరుగైన అభివృద్ధి సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. మన సంస్కృతి సంప్రదాయాలు చాటిచెప్పేలా ఉగాది పండుగను సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

బుర్రా మధుసూదన్ యాదవ్, విజయ్ సాయి రెడ్డిలను గెలిపించాలి

విశాలాంధ్ర-గుడ్లూరు : మండలంలోని పాజర్ల గ్రామంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో బుర్రా మధుసూదన్ యాదవ్ కుమారుడు లక్ష్మి నారాయణ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి గడప గడపకు వెళ్ళి ఓటర్లను కలుస్తూ కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థులను గెలిపించి జననేత జగనన్న సంక్షేమ పరిపాలన కోసం వెన్నుదన్నుగా నిలవాలని బుర్రా మధుసూదన్ యాదవ్ బుర్రా లక్ష్మీనారాయణ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను కోరారు. పార్లమెంట్ అభ్యర్థిగా విజయ్ సాయి రెడ్డికి సంపూర్ణ మద్దతు తెలియజేయాలని ఆకాంక్షించారు కందుకూరు అభివృద్ధి కోసం వైసీపీ అభ్యర్థులు గెలుపు ఎంతైనా అవసరం ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు జననేత జగన్ అన్న పరిపాలన వల్ల లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో కందుకూరు నియోజకవర్గం అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ ను పార్లమెంటు అభ్యర్థి విజయ సాయిరెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ కాపుల్లూరి కృష్ణ యాదవ్, ఎంపీపీ పులి రమేష్, జడ్పిటిసి బాపిరెడ్డి, గుడ్లూరు మండల జే ఏ సిఎస్ కన్వీనర్ గాజుల కిషోర్, పాటి వెంకటేశ్వర్లు, జనిగర్ల మల్లికార్జున, సోమయ్య,గొర్ల రమేష్, కాపులూరి అశోక్, సిహెచ్ రవీంద్ర, సిహెచ్ సురేష్, గుడ్లూరు మండల సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు గుడ్లూరుమండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.